## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 02 | సంచిక : 364 | శనివారం, మార్చి 30, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2


## కిషన్ రెడ్డి పుణ్యమా అని కాంగ్రెస్‌కు మంచి జరిగింది: కోమటిరెడ్డి



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇస్తే వాళ్ల గెలుపు కోసం పనిచేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఒక్క తెలంగాణ కోసం తప్ప తాను ఎప్పుడూ పార్టీని వ్యతిరేకించలేదని పేర్కొన్నారు. తన నియోజకవర్గం, తన శాఖ తప్ప వేరే పట్టించుకోవడం లేదని అన్నారు. కేసీఆర్ ఆయన చేసిన పాపాలే ఇప్పుడు ఆయన్ను చుట్టుకున్నాయని విమర్శించారు. యాదగిరగుట్ట పేరును యాదాద్రిగా మార్చడమే కేసీఆర్ చేసిన మొదటి తప్పని అన్నారు. కేసీఆర్ చేసిన పాపాల వల్ల నేడు రాష్ట్రానికి కరువు వచ్చిందన్నారు. దేవుడి పేరు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి సర్వనాశనం చేశారని మండిపడ్డారు. . బీసార్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంటే కేసీఆర్ మైండ్ బ్లాక్ అయి ఏదేదో మాట్లాడుతున్నారని కోమటిరెడ్డి దుయ్యబట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ లేదని, అందుకే టికెట్ ఇచ్చినా వద్దు అని ప్రకటిస్తున్నారని అన్నారు. 'మేము గేట్లు తెరుచుడు కాదు...గేట్లు తెరవకముందే కాంగ్రెస్‌లోకి తోసుకుని వస్తున్నారు. మా గేట్లు పలగొట్టి పార్టీలో జాయిన్ అవుతున్నారు' అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో ఒక్కరూ మిగిలరని పేర్కొన్నారు.

## దానంకు బిగ్ షాక్.. సికింద్రాబాద్ సీటు మరొకరికి??

హైదరాబాద్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు షాకిచ్చే యోచనలో ఏఐసీసీ ఉన్నట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఇప్పటికే ఆయన పేరును ఆ పార్టీ ప్రకటించింది. అయితే ఆయన తీరుతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఇప్పుడు ఆ టికెట్ మరొకరికి ఇచ్చే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తేనే.. ఎంపీ టికెట్ ఉంటుందని దానంకు ఏఐసీసీ ఇదివరకే స్పష్టం చేసింది. దీంతో మూడో జాబితాలో దానం నాగేందర్ పేరును అధికారికంగా ప్రకటించింది కాంగ్రెస్. అయితే ముందు ఓకే చెప్పి తర్వాత ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదు. ఈలోపు ఆయన ఎన్నికపై హైకోర్టులో పిటిషన్లు దాఖలు అవుతున్నాయి. కోర్టు సైతం ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఇదంతా పరిగణనలోకి తీసుకున్న ఏఐసీసీ దానంను తప్పించి.. ఆ స్థానంలో మరో అభ్యర్థిని నిలపాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరు తెర మీదకు వచ్చింది. ఆయన పేరును ఏఐసీసీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అధిష్టానం నిర్ణయం ఏంటన్నదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



## కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా వాళ్లను మళ్లీ పార్టీలో చేర్చుకోం: కేటీఆర్



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న కీలక సమయంలో పార్టీ వీడుతున్న నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వీడుతున్న వాళ్లు తిరిగొచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా మళ్లీ పార్టీలోకి రానివ్వమని తేల్చి చెప్పారు. రాజకీయాల్లో అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని అన్నారు. కానీ అధికారం పోగానే, తమ ప్రయోజనాల కోసం పార్టీ వదిలి ఇతర పార్టీలో చేరుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు బీఆర్ఎస్‌ను వదిలి వెళ్తున్న వారు మళ్లీ పార్టీలో చేరుతామని కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా పార్టీలోకి రానివ్వమని చెప్పారు. వాళ్లకు తప్పకుండా బుద్ధి చెప్తామని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహేందర్‌రెడ్డికి పదవి ఇచ్చినా పార్టీ మారాడని మండిపడ్డారు. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అంటూ ధ్వజమెత్తారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 4 స్థానాల్లో గెలిచాం. పరిగిలో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యాం. వికారాబాద్‌లో కూడా ఏం జరిగిందో తెలియదు కానీ స్వల్ప తేడాతో ఓడిపోయాం. తాండూరులో గెలుపు ఏకపక్షంగా ఉంటుందనుకున్నా. ఎందుకంటే మహేందర్ రెడ్డిని బిజీగా పెట్టాం. పోటీ లేదు. ఎదురు లేదనుకున్నాం.. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అని పెద్దలు చెబుతారు. మంత్రిని చేశాం.. ఇక లొల్లి పెట్టడు అనుకున్నాం. మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డికి సహకరిస్తాడుఅనుకున్నాం. కానీ పట్నం మహేందర్ రెడ్డి, ఆయన భార్య సునీత ఆ రెండు నియోజకవర్గాల్లో అడ్డా పెట్టి, పార్టీలోనే ఉండుకుంటూ వెన్నుపోటు పొడిచి మన నాయకులను ఓడగొట్టారు. మెతుకు ఆనంద్, రోహిత్ రెడ్డి ఓటమికి మన వాళ్లే కారణం అనేది అక్షర సత్యం. 2019 లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ మారాడు, ఓడిస్తాం అని చెప్పి ఓడించాం. అన్ని మంచి మాటలు చెప్పి, కేసిఆర్ కూతురు అరెస్ట్ అయిన సమయంలో ఇలాంటి నేతలు పార్టీ మారుతున్నారు. ఇలాంటి వాళ్ళని జనం క్షమించరు, వాళ్ళని పార్టీ లోకి తీసుకునే ప్రసక్తే లేదు. మళ్ళీ పార్టీ అధికారంలోకి వచ్చాక మహేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి వస్తామంటే కేసీఆర్ కాళ్ళు పట్టుకున్న పార్టీలోకి రానివ్వం. చేవెళ్ల లో నిలబడ్డది కాసాని జ్ఞానేశ్వర్ కాదు కేసీఆర్. కేసీఆర్ కోసం మనం పనిచేయాలి. పార్టీ మారుతున్న నేతలు వెళ్ళేటప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు. పట్టించుకోవద్దు పరిగి, చేవెళ్ల బీఆర్ఎస్ సభలో నా కంటే ఎక్కువగా రంజిత్ రెడ్డి, మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీని తిట్టారు. పరిగిలో నాలుగైదు వేల మంది మీటింగ్‌లో ఉన్నారు. కాంగ్రెస్‌లోకి పోతున్నట్లు నా మీద పుకార్లు వస్తున్నాయి. నా ఒక్కని మీద వస్తలేవు.. రంజిత్ రెడడి మీద కూడా వస్తున్నాయి అని మహేందర్ రెడ్డి అన్నారు. ఇక ఇద్దరు లొల్లి పెట్టుకున్నారు. ఆస్కార్ అవార్డు కంటే ఎక్కువగా యాక్టింగ్ చేశారు. అద్భుతమైన స్పీచ్‌లు ఇచ్చారు. నేను ఇద్దర్నీ పిచ్చిగా నమ్మాను. చూస్తే 15 రోజుల తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. వచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా మళ్లీ చేర్చుకోం' అని కేటీఆర్ తెలిపారు.

## కాంగ్రెస్‌లోకి కడియం
## వరంగల్ ఎంపీ అభ్యర్థిపై ట్విస్ట్



హైదరాబాద్: తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి చేరడానికి బీఆర్ఎస్ సీనియర్ నేత కే.కేశవ రావు నిర్ణయించుకున్నారు. అదే సమయంలో మరో సీనియర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరిక దాదాపు ఖరారైంది. కాంగ్రెస్‌లోకి ఆహ్వానించేందుకు కాంగ్రెస్ నేతల బృందం శుక్రవారం ఉదయం కడియం ఇంటికి వెళ్లింది. ఆ బృందంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీతో పాటు మల్లు రవి, సంపత్ కుమార్, రోహీన్ రెడ్డి ఉన్నారు. దాదాపు అంగంటకు పైగా కడియం నివాసంలో వీళ్లంతా సమావేశం అ?య్యారు. అనంతరం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. కడియం శ్రీహరి, కావ్యలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించాం.. వీళ్లు అధికారికంగా మా పార్టీలోకి చేరతారు అని ప్రకటించారు దీపాదాస్ మున్షీ. అలాగే.. ఏఐసీసీ ప్రతినిధిగా దీపాదాస్ తమను కలిశారని కడియం చెప్పారు. ఏఐసీసీ, పీసీసీ నన్ను కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. నేను కాంగ్రెస్ లో ఇంకా చేరలేదు. నేను బీఆర్ఎస్ పార్టీ వీడడానికి చాలా కారణాలు ఉన్నాయి. వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎవరనేది కూడా ఇంకా డిసైడ్ కాలేదు. అనుచరులు, అభిమానులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటా అని ఏఐసీసీ ప్రతినిధికి చెప్పా అని కడియం మీడియాతో అన్నారు.

### కావ్య పేరు దాదాపు ఖరారు

ఇదిలా ఉంటే.. కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమైంది. ఈ క్రమంలోనే.. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ సీటును కావ్య వద్దని చెబుతూ.. కేసీఆర్‌కు లేఖ రాసింది. మరోవైపు కడియం ఫ్యామిలీ కాంగ్రెస్‌లో చేరతుందనే ప్రచారం తెర మీదకు రాగానే.. వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ తరపున కడియం శ్రీహరి పోటీ చేస్తారని అంతా భావించారు. అయితే ఆ సీటును కావ్యకే కాంగ్రెస్ పార్టీ కేటాయించునున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌లో వీళ్లు చేరిన వెంటనే.. అభ్యర్థుల జాబితా ద్వారా కావ్య పేరును అధికారికంగా ప్రకటిస్తారని సమాచారం. ఇదిలా ఉంటే.. కాంగ్రెస్‌లో చేరతానని అధికారికంగా గురువారం ప్రకటించిన సీనియర్ నేత కేకే.. ఈ ఉదయం పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. కాంగ్రెస్‌లో చేరికపై అరగంట పాటు వీళ్లిద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది. కుదిరితే రేపు.. లేకుంటే ఏప్రిల్ 6వ తేదీన కేకే కాంగ్రెస్ గూటికి చేరతారని ఆయన అనుచరులు చెబుతున్నారు.

## మే 13న పేదలకు, పెత్తందార్లకు మధ్య కురుక్షేత్రం జరగబోతోంది: సీఎం జగన్

**మేమంతా సిద్ధం పేరిట సీఎం జగన్ బస్సు యాత్ర.. నేడు ఎమ్మిగనూరులో సభ**

**పేదలంతా ఒకవైపు, పెత్తందార్లు ఒకవైపు అంటూ సీఎం జగన్ వ్యాఖ్యలు**

**కూటమి పేరుతో కుట్రలు చేసే మోసగాళ్లను నమ్మవద్దని పిలుపు**




ఏపీ సీఎం జగన్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో మేమంతా సిద్ధం సభలో ఉద్వేగభరితంగా ప్రసంగించారు. మే 13న జరగబోయేది ఎన్నికల కురుక్షేత్రం అని అభివర్ణించారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం అని... పేదలంతా ఒక వైపు, పెత్తందార్లు మరో వైపు అని పేర్కొన్నారు. కూటమి పేరుతో కుట్రలు చేస్తున్న మోసగాళ్లను నమ్మవద్దని సీఎం జగన్ ప్రజలకు పిలుపునిచ్చారు. "పొత్తులు, జిత్తులు, కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొంటూ పేదలకు అండగా నిలిచేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. జెండాలు జత కట్టిన పెత్తందార్లను ఓడించేందుకు మీరు సిద్ధమా?" అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో పేదల వ్యతిరేకులను ఓడించండి... ఎన్నికల్లో గెలిచేది మనమే... ఏ కుట్రలూ మనల్ని అడ్డుకోలేవు అని ధీమా వ్యక్తం చేశారు.

## అందరినీ అన్ని సమయాల్లో మోసం చేయలేవు జగన్: ఉదయగిరిలో చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రజాగళం ఎన్నికల ప్రచార యాత్ర కొనసాగిస్తున్నారు. ఈ సాయంత్రం కావలి సభ ముగిసిన అనంతరం చంద్రబాబు ఉదయగిరి చేరుకున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో ప్రసంగిస్తూ, సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. "నిన్న ఆ అమ్మాయి (వివేకా కుమార్తె సునీత) ఒక మాట అడిగింది. అందుకు జగన్ మాపై ఆరోపణలు చేస్తున్నాడు. వాళ్లను కూడా నేను మేనేజ్ చేశానంట. మీ చెల్లెళ్లను నేనే మేనేజ్ చేశాను... రాజకీయ పార్టీలను నేనే మేనేజ్ చేశాను... ఇప్పుడు ప్రజలను కూడా మేనేజ్ చేస్తున్నా... ఇలా ఉన్నాయి నీ మాటలు! చివరికి నీ బతుకు రాబోయే రోజుల్లో భయంకరంగా తయారవుతుంది. అందరినీ అన్ని సమయాల్లో మోసం చేయలేవు జగన్. తండ్రి హత్య కేసులో న్యాయం కోసం పోరాడుతున్నాను... తిరిగి నాపైనే కేసులు పెడతావా? అని ఆ అమ్మాయి (సునీత) అడిగింది. ఆ హత్య ఎవరు చేయించారో హంతకుడు స్పష్టంగా చెప్పాడు... అలాంటి వ్యక్తిని పక్కనపెట్టుకుని ఓటు వేయమని అడుగుతున్నావు... నీకు మనసెలా ఒప్పింది? బంధుత్వానికి, ప్రేమకు ఇదేనా నువ్వు ఇచ్చే విలువ? అని ఆ అమ్మాయి అడిగింది. నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోయినా ఫర్వాలేదు... నీ చెల్లెలు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పు. బాబాయ్ ని ఎవరు చంపారో చెప్పి, ఆ తర్వాతే ప్రజలను ఓటు అడగాలి. నిందితుడు ఎవరో సీబీఐ కూడా చెప్పింది. ఇవాళ జగన్ ఒక మాట అంటున్నాడు. ఆయనకు ఎవరూ లేరంట. ఒంటరివాడంట. పేపరు లేదంట, టీవీ లేదంట. అందరూ ఆయనపై దాడి చేస్తున్నామంట. నువ్వు చేసిన తప్పులకు ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి అందరూ ఒకటయ్యే పరిస్థితికి వచ్చారు. ఒక ఊర్లోకి దొంగ వస్తే ఇంటింటికీ ఒకరు కర్ర పట్టుకుని ఆ దొంగను తరుముతారా లేదా? ఇక్కడ కులం, మతం చూసుకుంటారా? అదే ఈ రోజు రాష్ట్రంలో పరిస్థితి! ఒక దోపిడీదారుడు, ఒక విధ్వంసకారుడు, ఒక అహంభావి రాష్ట్రాన్ని నాశనం చేస్తుంటే, భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తుంటే అందరూ ఒక్కటవ్వాలా, వద్దా? ఆ విధంగా ప్రజలు ఏకమవ్వాలనే నేను కోరుతున్నా" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.



# స్వీప్ నోడల్ అధికారి, డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ ను అభినందించిన రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చ్.29 కలెక్టరేటులో ఏర్పాటు చేసిన స్వీప్ ఫోటో ప్రదర్శనను స్టాల్ ను తిలకించిన రాష్ట్ర ఎన్నికల అధికారి 'కీప్ ఇట్ అప్' అని స్వీప్ నోడల్ ఆఫీసర్, డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ కు ప్రశంసలుఏలూరు: జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలను రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేశ్ కుమస్సార్ మీనా క్షుణ్ణంగా పరిశీలించారు. కలెక్టరేట్ కార్యాలయంలో స్వీప్ కార్యక్రమాలుపై ఏర్పాటు చేసిన దృశ్య ప్రదర్శన స్టాల్ ను రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పరిశీలించారు. జిల్లాలో జరుగుతున్నా స్వీప్ కార్యక్రమాలపై జిల్లా నోడల్ అధికారి మరియు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ ను అడిగి ముకేశ్ కుమార్ మీనా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ జిల్లాలో పోలింగ్ శాతం పెంచే విధంగా, ఏథికల్ ఓటింగ్ జరపాలని 40 రోజులుగా 1756 కార్యక్రమాలు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే అనేక వర్గాల వారిని సమావేశ పర్చి అవగాహన సదస్సులు, మానవహారాలు, ర్యాలీలు, ముఖాముఖీ కార్యక్రమాలు నిర్వహించామని డీపీఓ రాష్ట్ర ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొచ్చారు. 'అమ్మ పిలుస్తుంది' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా దూరప్రాంతంలో ఉన్న ఓటర్లకు జిల్లా యంత్రంగం నుంచి ఆహ్వాన పత్రిక పంపి పోలింగ్ రోజు ఓటర్లను పిలిపించి వోటింగులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని డీపీఓ శ్రీనివాస



విశ్వనాధ్ చెప్పడంతో స్పందించిన రాష్ట్ర ఎన్నికల అధికారి ఆహ్వాన పత్రికతో పాటు ఓటర్ల స్లిప్స్ కూడా పంపించమని సూచించారు. జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలు బాగున్నాయని పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేస్తున్న స్వీప్ నోడల్ ఆఫీసర్, డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ ని ముకేశ్ కుమార్ మీనా కీప్ ఇట్ అప్ అని ప్రత్యేకంగా అభినందించారు.

## గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ప్రజా వేదిక) లో ఘనంగా పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.29.పార్టీ నేతలతో కలిసి టిడిపి జెండా ఎగురవేసిన కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాముతెలుగుదేశం జెండా సాక్షిగా చెబుతున్న ఎన్నికల ఫలితాల్లో గుడివాడలో ఈ సారి టిడిపి జెండా ఎగరడం పక్కా వెనిగండ్ల రాము పాయింట్స్ తెలుగుదేశం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నేతలకు పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు! కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా పూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా... 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని అన్న ఎన్టీఆర్ ప్రకటించారు.రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని... ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పిన మహనీయులు ఎన్టీఆర్, చంద్రబాబు. అన్న ఎన్టీఆర్, చంద్రబాబుల స్ఫూర్తితోనే ప్రజలకు మంచి చేసేందుకు ముందుకు వచ్చాను.బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి అంటూ ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు పదవులు ఇచ్చారు.ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమై తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంది.ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారు.రాష్ట్ర ప్రజల మంచి కోసం మొక్కవోని ధైర్యంతో చంద్రబాబు చేస్తున్న పోరాటంలో మనందరం భాగస్వామ్యం అవుదాం. మరోసారి మీ అందరికీ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.పార్టీ ఆవిర్భావ దినోత్సవ




వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపిఅధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి,పట్టణ ప్రధాన కార్యదర్శి పోలసి ఉమ, పార్టీ నాయకులు గోర్జి సత్యనారాయణ,కంచర్ల సుధాకర్వార్డ్ ఇన్చార్జులు,మాజీ కౌన్సిలర్లు,గుడివాడ నియోజకవర్గ టిడిపి నాయకులు,తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవాళి కోసం జీసస్ మహా త్యాగమే గుడ్ ఫ్రైడే-ఎమ్మెల్యే కొడాలి నాని

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చ్.29. గుడ్ ఫ్రైడే శాంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని కల్వరి సన్నిధి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గుడివాడ పట్టణంలో నిర్వహించిన గుడ్ ఫ్రైడే శాంతి ర్యాలీలో ఎమ్మెల్యే కొడాలి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైవ సేవకుల నుండి ఎమ్మెల్యే నాని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ మానవాళి కోసం కరుణామయుని మహాత్యాగమే గుడ్ ఫ్రైడే.. జీసస్ జీవితమే మానవాళికి గొప్ప సందేశం' అని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు."ఏసు ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రైడే రోజు. ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.. ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు" అని ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం.. ఇవన్నీ తన జీవితం, బోధనలు ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలు" అని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. క్రీస్తు దేవుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గుడ్ ఫ్రైడే సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు. శాంతి ర్యాలీలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, తోటా శివాజీ, చుండూరి శేఖర్ పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.



## గుడ్ ఫ్రైడే సిలువ యాత్రలో పాల్గొన్న కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.29. ఆర్ సి యం చర్చ్ సెకండ్ ప్యారిష్ ఆధ్వర్యంలో జరిగిన సిలువ యాత్రలో క్రైస్తవ సోదరులతో కలిసి పట్టణ పురవీధులలో నడిచిన రాము.మానవాళి పాప విమోచనానికి క్రీస్తు ప్రభువు చేసిన గొప్ప త్యాగానికి ప్రతిక గుడ్ ఫ్రైడే గుడ్ ఫ్రైడే సిలువ యాత్రలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం.వెనిగండ్ల రాము పాయింట్స్సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఏసుక్రీస్తు సిలువపై ప్రాణాలు అర్పించిన పవిత్ర దినం గుడ్ ఫ్రైడే. గుడ్ ఫ్రైడే మరియు తిరిగి మూడో రోజు పునర్ జ్జీవం పొందిన ఈస్టర్ రోజులు ప్రపంచంలోని క్రైస్తవ విశ్వాసులకు ఎంతో ముఖ్యమైనవి.క్రీస్తు కరుణామయుడని, ఆయన పాటించిన సహనం, ప్రేమ, దయ, శాంతి, త్యాగం వంటి విలువలు, శత్రువునైనా ప్రేమించమనే ఆదర్శం యావత్ మానవాళి అనుసరించదగ్గవి.జీసస్ అందించిన శాంతి సందేశాన్ని ప్రజలు మరోసారి మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది.క్రీస్తు బోధనల్లో ఎనలేని మానవీయత ఉంది. దేవ దేవుడైన క్రీస్తు ప్రభువు కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి.ఆర్సిఎం ఫాదర్ల నుండి ఆశీస్సులు పొందిన వెనిగండ్ల రాముసిలువ యాత్రలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు మేండం జోజి,అందుగుల ఏసుపాథం , దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పొంగులేటి జయరాజు,



ఆర్.సి.యం చర్చ్ 2 ప్యారిస్ కమిటీ పెద్దలు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.



## పవిత్ర శిలువ యాత్రలో శిలువను మోస్తున్న బొడ్డు నోబుల్

జనసముద్రం న్యూస్ కైకలూరు, మార్చి 29.పవిత్ర శుక్రవారం (గుడ్ ఫ్రైడే) సందర్భంగా కైకలూరు ఆర్ సీఎం విచారణ కర్తలు రెవ, ఫాదర్ ఘంటా ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిలువ యాత్రలో పాల్గొని శిలువ మోసిన కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి పాపవిమోచనం కోసం శిలువపై యేసు క్రీస్తు తన ప్రాణాలను పణంగా పెట్టారు. ఆయన చేసిన మహా త్యాగానికి ప్రతీకగా పవిత్ర శుక్రవారం (గుడ్ ఫ్రైడే) అని, మానవాళి పట్ల ప్రేమ, దయ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం ద్వారా తన జీవితాన్ని మానవాళికి అంకితం చేశారు, సమస్త మానవాళి పాపాలకు శిలువపై జీసస్ ప్రాణాలను పణంగా పెట్టి యేసు చేసిన త్యాగాన్ని ప్రతిబింబించడానికి, ప్రార్థించడానికి, గుర్తుచేసే రోజు గుడ్ ఫ్రైడే పవిత్ర మైన రోజు అని, మనవలే మన పొరుగు వారి పట్ల ప్రేమ కలిగి ఉండాలని, కరుణామయుడు, ప్రేమకు, త్యాగానికి ప్రతీక అయిన యేసు క్రీస్తు యొక్క ఆశీస్సులు ప్రతి కుటుంబానికి కలగాలని ప్రార్థించిన బొడ్డు నోబుల్.



## కరుణామయుని ప్రాణత్యాగమే గుడ్ ఫ్రైడే : మాజీ మంత్రి కామినేని

జనసముద్రం న్యూస్ కైకలూరు, మార్చి 29.కైకలూరు ఆర్ సీఎం చర్చ్ నందు జరిగిన గుడ్ ఫ్రైడే ప్రార్థనలో డాక్టర్ కామినేని శ్రీనివాస్ పాల్గొని శిలువను మోసారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మానవాళి కోసం కరుణామయుని మహా త్యాగమే గుడ్ ఫ్రైడే అని, జీసస్ జీవితమే మానవాళికి గొప్ప సందేశం అని, ఏసు ప్రభు త్యాగాన్ని కీర్తించారు.ఏసు ప్రభువు కృప ప్రజలందరికీ మెండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బలే ఏసు రాజు, కెవిఎన్ఎమ్ నాయుడు,, బురబోయిన శ్రీనివాస్ (బిఎస్ఆర్), కొల్లి బాబీ,, కొట్రపోలు కృష్ణ, పైడిపాటి శివ శంకర్,పెరిచర్ల ప్రసాద్ రాజు , తోట లక్ష్మి,బొడవుల ఎలీషా,బసింసెట్టి కిషోర్, బోయిన శ్రీను,పళ్లెం తాతరజు తదితరులు పాల్గొన్నారు.





## 14వ వార్డు లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పాల్గొన్న టీడీపీ, జనసేన,బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, మార్చి 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. తెలుగుదేశం, జనసేన, బీజేపి పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు"బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమం పట్టణంలోని 14వ వార్డులో జరిగింది.ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు,యేనుముల కేశవరెడ్డి,74వ బూత్ ఇంచార్జ్ ఆకుల నరసింహారావు,యూనిట్ ఇంచార్జ్మంజుల వెంకటేశ్వర్లు,బీజేపీ టౌన్ అధ్యక్షులుఓర్సు కాంత్ కుమార్,జనసేన పార్టీ అధికారప్రతినిధి నక్షత్రం ప్రసాద్,లాలా గౌడ్ఎక్స్ కౌన్సిలర్లు,తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు,టిడిపి మహిళా కార్యకర్తలుపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.



## శ్యామరాజుపురంలో జరిగిన "ఇంటింటికి జూలకంటి" కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి. ఎన్నికల ప్రచారంలో భాగం దుర్గి మండలం శ్యామరాజపురం గ్రామం లో ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం చేసిన మోసాలు గురించి, దౌర్జన్య కాండ గురించి, మాచర్ల ఎమ్మెల్యే అవినీతి గురించి తెలియజేశారు. అలాగే తెలుగుదేశం, జనసేన,బీజేపీ పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ఇచ్చే సంక్షేమం గురించి జనసేన, బిజెపి తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గం యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి,మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల మధుబాబు,మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు బుస్సా రామాంజనేయులు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దుర్గి మండల తెలుగుదేశం అధ్యక్షులు జానకి రామయ్య ,మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ వజ్రం నాయక్, దుర్గి తెలుగుదేశం పార్టీ నాయకులు సింగు నాగేశ్వరావు, జిల్లా అధికార ప్రతినిధి మాదినేటి శాంతి, కారంపూడి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు చప్పిడి రాము, బట్టు శీను,భక్తుల సీతయ్య గారు,కండే నాగేశ్వరావు, మర్రిపోయిన సైదారావు, గొల్ల నాగరాజు,బట్టు చైతన్య, దారు వేముల సాయి,మరియబోయిన పెద్ద బుజ్జి,లక్ష్మీనారాయణ,పగిడిబోయిన రమేష్,చిన్న వెంకటేశ్వర్లు,నగులూరి హనుమంతు, వర కృష్ణ,తెలుగుదేశం జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## కారంపూడి లో జరిగిన టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జనసముద్రంన్యూస్, మార్చి 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ లభించింది అని అన్నారు.సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అనే నినాదం తో నిరంతరం పేద ప్రజలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కూడు,గూడు, గుడ్డ అనే ప్రాథమిక అవసరాలను ప్రజలకు అందించి ప్రజల అభిమానాన్ని చూరగొన్న పార్టీ తెలుగుదేశం అని అన్నారు.ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య,మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ,తండా మస్తాన్ జాని,తోట నరసింహారావు, నాగ రపు రామకృష్ణ,పలిసెట్టి రాఘవ, గమిడీ పూర్ణచంద్రరావు, బోమ్మిన శేసగిరి,బొంకూరి పవన్,నాగేశ్వరరావు, కాలే శివ,మామిల్లపల్లి దుర్గారావు,రబ్బానీ, జావీద్,పంపుల జాని,తండా జానిబాష పాల్గొన్నారు

# కుటిల రాజకీయాల కూటమిని తరిమికొడదాం

### సంక్షేమభివృద్ధి పాలనతో ప్రజలకు అండగా నిలిచిన జగనన్నను మళ్ళీ సీఎంను చేసుకుందాం

### వైయస్ఆర్సిపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లిశెట్టి వెంకటరమణ

చిట్వేలి జనసముద్రం మార్చి 29 కుటిల రాజకీయాలు చేస్తున్న కూటమిని తరిమికొడదామని వైయస్ఆర్సిపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లిశెట్టి వెంకటరమణ అన్నారు. 2014 ఎన్నికల్లో గెలిచిన చంద్రబాబు కూటమి.. ఆ తర్వాత ప్రజలను విస్మరించిందని గుర్తు చేశారు. 600కు పైగా హామీలు ఇచ్చి.. అమలు చేయకుండా మోసం చేసిందని, అందుకే 2019లో టిడిపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. జగన్ సీఎం అయ్యాక సంక్షేమ పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని అన్నారు. విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తెచ్చి పేద పిల్లలకు ప్రపంచ స్థాయి విద్యను చేరువ చేశారని తెలిపారు. విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాలకు పెద్దపీట వేస్తూ సుపరిపాలన అందిస్తున్నారని తెలియజేశారు. పేదలకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించేందుకు వైయస్సార్ 108, ఆరోగ్యశ్రీ ప్రవేశపెడితే... ఆయన తనయుడు సీఎం జగన్.. వాటి సేవలను విస్తృతం చేశారని వివరించారు. రాష్ట్రమంతా అవినీతి రహిత పాలనతో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలు చేశారని కొనియాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రూపాయ ఖర్చు లేకుండా ప్రజలకు వైద్య సేవలతో పాటు ఉచిత మందులు అందించారని గుర్తు చేశారు. ఇలా ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా చంద్రబాబు కూటమి కుటిల రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. కోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులు గారిని మరియు పార్లమెంట్ అభ్యర్థి మిథున్ రెడ్డి గారిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీ గెలిపించాలని తెలియజేశారు. సంక్షేమ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి గారిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు.



## తెలుగుదేశం “ముక్క రూపానంద రెడ్డి” కార్యాలయం వద్ద తెలుగుదేశం యువ నాయకుడు “ముక్క సాయి వికాస్ రెడ్డి” చేతులమీదుగా 42వ జండా ఆవిష్కరణ

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-మార్చ్ 29 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం ఇంచార్జ్ ముక్క రూపానంద రెడ్డి తెలుగుదేశం కార్యాలయం వద్ద 42వ తెలుగుదేశం జెండా ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించడం జరిగినది.. ఈ జెండా ఆవిష్కరణకు రైల్వే కోడూరు నియోజకవర్గంలోని 5 మండలాలు నాయకులు పార్టీ పెద్దలు కార్యకర్తలు తెలుగుదేశం అనుచరులు ఎన్టీ రామారావు అభిమానులు తండోపతండాలుగా రావడం జరిగినది...తెలుగుదేశం ఇంచార్జ్ ముక్క రూపానంద రెడ్డి కార్యాలయం వద్ద తెలుగుదేశం జెండా ఎగురవేసి... కేకును కట్ చేయడం జరిగినది.. పార్టీ కార్యాలయం వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ జిందాబాద్ అంటూ.. ముక్క రూపానంద రెడ్డి నాయకత్వం జిందాబాద్ అంటూ.... విశ్వనాథ నాయుడు నాయకత్వం జిందాబాద్ అంటూ.. బత్యాల చెంగల్ రాయుడు నాయకత్వం జిందాబాద్ అంటూ.. జేజేలు పలికారు..ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షుడు అంతగాని ప్రసాద్ మాట్లాడుతూ ఈ జెండా ఆవిష్కరణ రోజు అప్పటి నందమూరి తారక రామారావు ఆవిష్కరించడం జరిగినది ఈ జెండా ఆవిష్కరణకు అప్పట్లో 150 రూ.. చాలామంది ప్రజల వద్ద భిక్షాటన చేసి అందరి సంస్కారంతో తెలుగుదేశం పార్టీని నిలబెట్టి జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఆ మహానుభావుడు చేతుల మీదుగా ఆవిర్భావం చేసినటువంటి జెండా ఈ రోజున మన అందరమూ 42వ ఆవిష్కరణ చేసుకుంటూ జెండా ఎగరవేయడం జరుగుతున్నది అని చెప్పుకొచ్చారు ఈ ఆవిష్కరణకు ఐదు మండలాల్లో ప్రజలు అభిమానులు తెలుగుదేశం నాయకులు వచ్చి జయప్రదం చేయడం జరిగినది...



తెలుగుదేశం యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి.... వచ్చిన ప్రతి ఒకరిని పలకరిస్తూ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు సాయి వికాస్ రెడ్డి అభిమానాన్ని ఆప్యాయతలు చూసి తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పార్టీ పెద్దలు పలు పార్టీ నాయకులు అతని అభిమానాన్ని .. ఆప్యాయతను చూసి అందరూ గుసగుసలు పడుతూ ఇంత మంచి వ్యక్తి సాయి వికాస్ రెడ్డి అంటూ అభిమానించడం జరిగినది..

# తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ

### పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జూలకంటి బ్రహ్మారెడ్డి



జనసముద్రంన్యూస్, మార్చి 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి.తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని, టిడిపి, బీజేపీ, జనసేనల మాచర్ల నియోజవర్గ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మ రెడ్డి అన్నారు. శుక్రవారం టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దుర్గి మండల కేంద్రంలో పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమైందన్నారు. మహిళలకు ఆస్తిలో వాటా కల్పించి మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చింది అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. దేశంలో అనేక విప్లవత్మక మార్పులకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే నాందిగా నిలిచిందని అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో మహిళలకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చి, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగంలోకి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి గ్రామాల్లోని పేదలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచారన్నారు. అనంతరం దుర్గి



మండలంలోని శ్యామరాజపురం, ధర్మవరం, రాజానగరం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలయ్యే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జానకిరామయ్య, జనసేన పార్టీ నాయకులు బూసా రామాంజనేయులు, పులిహరి, నక్షత్రం ప్రసాద్, వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గంధం మల్లయ్య , బిజెపి పార్టీ నాయకులు శెట్టి హనుమంతరావు, సింగ్ నాగేశ్వరావు, మధుబాబు, సుబ్బారావు, శ్రీనివాసరావు, పల్లె బుజ్జి మరియు తెలుగుదేశం, జనసేన ,బిజెపి పార్టీ నాయకులు ,కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



### కీర్తిశేషులు “డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి” ఆశయాలను నిర్వేర్చడానికి పుట్టింది “వైయస్ షర్మిల రెడ్డి’ ఇందిరమ్మ అభయ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతి నెల 5000 రూ.,, ఇస్తుంది

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-మార్చ్ 20 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలు మండలం సి కందులు వారి పల్లె పంచాయతీ కే వడ్డిపల్లె కాలనీలో కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గోసాల దేవి రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య చిట్వేలు మండల అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ అభయ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతినెల 5000 రూపాయలు ఇస్తుందని తెలిపారు ఈ సందర్భముగా అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గోసాల దేవి రాష్ట్ర నాయకులు శాంతయ్య ఇరువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇటు రాష్ట్రంలోనూ కేంద్రంలోనైనా అధికారం వస్తే ఇందిరమ్మ అభయ పథకం ప్రతి పేద కుటుంబానికి ప్రతి నెల 5 వేల రూపాయలు ఇంటి గృహని అకౌంటులో డబ్బులు వస్తుంది అని రాహుల్ గాంధీ 2024 సంవత్సరములో ప్రధానమంత్రి చేపడితే ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక హెూదా పై తొలి సంతకం పెడతారు అలాగే ప్రతి గ్రామములో ప్రజలతో మాట్లాడితే ఎస్సీ బీసీ మైనార్టీల ఎక్కడ వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం ఆంధ్ర రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ శేఖర్ రెడ్డి ఆశయాలను నిర్వర్చడానికే మళ్లీ రాజశేఖర్ రెడ్డి రూపంలో వైయస్ షర్మిల రెడ్డి వచ్చారని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడం ఖాయమని గోసాల దేవి శాంతయ్య తెలిపారు




### పర్యావరణ పరిరక్షణలో యువత భాగస్వాములు కావాలి

జనసముద్రం న్యూస్,జ్ఞానపురం, విశాఖపట్నం,మార్చ్29, సెయింట్ జోసెఫ్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ బోటనీ విభాగం యొక్కగ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్, వారి వార్షిక సర్టిఫికేట్ ప్రెజెంటేషన్ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించింది. మూడవ సంవత్సరం బి.ఎస్సీకి చెందిన విద్యార్థి అధ్యక్షురాలు తానియా సుల్తానా సభకు స్వాగతం పలికారు మరియు క్లబ్ కార్యకలాపాలలో సహకారం మరియు చురుకుగా పాల్గొన్నందుకు విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలియచేసారు. రెండవ బి.ఎస్సీకి చెందిన క్లబ్ సెక్రటరీ ఉజ్వల క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాల వార్షిక నివేదికను సమర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.మాణిక్య కుమారి వృక్షశాస్త్ర విభాగాధిపతి, క్లబ్‌లోని విద్యార్థులందరూ చురుకుగా పాల్గొన్నందుకు అభినందించారు. పర్యావరణ పరిరక్షణ మరియు జీవవైవిధ్య పరిరక్షణకు మరిన్ని హరిత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం క్లబ్ కార్యాలయ కౌన్సిల్ సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. 2023-24 సంవత్సరంలో క్లబ్ నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు మెరిట్ సర్టిఫికేట్లు మరియు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఓర్డు శృతి కోశాధికారి జ్ఞాన ప్రసన్న, సంయుక్త కార్యదర్శి అన్షికా ఉపాధ్యాయ, అధ్యాపకులు డా.ఎన్.నాగరాజు, డా.పద్మ సుందరి, ల్యాబ్ అసిస్టెంట్ రాజేష్ పాల్గొన్నారు.





### మాచర్ల లో ఘనంగా జరిగిన టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్, మార్చి 29, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పేదలకు ఆత్మగౌరవంతో కూడిన సంక్షేమాన్నిచ్చిన పార్టీ, బడుగులకు ఎదిగే స్వేచ్ఛనిచ్చిన పార్టీ, మహిళలకు సాధికారతను ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలుగువారి కోసం, తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు మహెూన్నత ఆశయాలతో స్థాపించబడిందే తెలుగుదేశం పార్టీ. పట్టణంలో టీడీపీ పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాచర్ల పట్టణ యూత్ అధ్యక్షులు పఠాన్ బాబు ఖాన్,గురువారెడ్డి,పెద్ద వెంకటరామిరెడ్డి,కంభంపాటి అనిల్ కుమార్,టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, టిడిపి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.






### గుడ్ ఫ్రైడే ప్రార్థనలలో పాల్గొన్న క్రైస్తవ విశ్వాసులు

### నగరంలో వివిధ చర్చుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలు,,శిలువ మార్గం,వాక్య పరిచర్యలు

### భక్తి శ్రద్ధలతో పాల్గొన్న క్రైస్తవ విశ్వాసులు

జనసముద్రం న్యూస్,ఓన్ టౌన్,ఓల్డ్ పోస్టాఫీ సు,జ్ఞానపురం,మహారాణి పేట, మధవధార, గోపాలపట్నం,పెందుర్తి,గాజువాక,,సీతమ్మధారా,విశాఖపట్నం,మార్చ్29, విశా ఖనగరంలో గుడ్ఫ్రైడే సందర్భముగా నగరంలో క్రైస్తవ విశ్వాసులు వివిధ చర్చిలలో జరిగిన పరిశుద్ద శిలువ మార్గం,ప్రత్యేక ప్రార్ధనలు, కూటం ములలో ,వాక్య పరిచర్యలు లో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు,, పాపుల పరిరక్షణ కొరకు లోక రక్షకుడైన ప్రభువైన యేసుక్రీస్తు తన యొక్క రక్తాన్ని చిందించి శిలువ వేయబడిన రోజని క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు,,ఓన్ టౌన్ ప్రాంతంలోని పునీత అన్నమ్మ గారి చర్చ్ లో రవరెండ్ మరియరత్నం ఫాదర్ అధ్వర్యంలో పరిశుద్ద సిలువమర్గం కార్యక్రమాన్ని నిర్వహించారు,అనంతరం రెవరెండ్ ఫాదర్ వెలంగిని రావు గుడ్ ఫ్రైడే అంశం పై క్రీస్తుని శ్రమల గురించి ప్రసంగించారు,,మహారాణి పేట సైంట్ ఆంథోనీ చర్చ్, జ్ఞానపురం సైంట్ పీటర్స్ చర్చ్, సీతమ్మధర బాలయేసు ఆలయం,జగదాంబ జంక్షన్ ట్రినిటీ లుదరన్ చర్చ్, కంచరపాలెం ఎఫ్రత చర్చ్, ఎయిర్ పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్,గోపాలపట్నం సైంట్ థామస్ చర్చ్,పెందుర్తి పునీత తెరేజమ్మ గారి ఆలయం,గాజువాక హెూలీ క్రాస్ చర్చ్, శ్రీనగర్ డీపల్ చర్చ్ లలో గుడ్ఫ్రైడే సందర్భముగా ప్రత్యేక ప్రార్థనలు,కూటములు,వాక్య పరిచర్యలు,పరిశుద్ద శిలువ మార్గములను నిర్వహించారు,,క్రైస్తవ విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,,



### ఉత్తర నియోజక అభివృద్ధికి నన్ను గెలిపించండి వి(జేడి)లక్ష్మి నారాయణ పిలుపు

జనసముద్రం న్యూస్, అక్కయ్యపాలెం,విశాఖపట్నం,మార్చ్29, మాజీ సీబీఐ డైరెక్టర్ జై భారత్ పార్టీ ఉత్తర నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి వి వి లక్ష్మి నారాయణ ఉత్తర నియోజక వర్గ పరిధిలో రైల్వే న్యూ కొలని, తాటిచెట్ల పాలెం, టి యస్ ఎన్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు,నియోజకవర్గ అభివృద్ధి కోసం టార్చ్ లైట్ గుర్తు పై వోట్ వేసి తనను యమ్మెల్యే గా గెలిపించాలని కోరారు,,కొన్ని ప్రాంతాల్లో ప్రజలు లక్ష్మి నారాయణ గారి ప్రసంగాన్ని శ్రద్ధగా వినడం విశేషం,కొన్ని ప్రాంతాల్లో తెలుగు తో పాటు ఉర్దూ,హింది ఇంగ్లీష్ ల్లో కూడా మాట్లాడారు,,ఈ ప్రచారం జై భారత పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడుబూరు :స్థానిక మండల కేంద్రంలోని రమాకాంత్ రెడ్డి స్వగృహంలో శుక్రవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. 1982 మార్చి 29వ తేదీన హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నాటి వెండితెర వేలుపు, ఆంధ్రుల ఆరాధ్యదైవం, మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ పార్టీ తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పాటుపడుతుంది. తెలుగుదేశం 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఆటుపోట్లకు బెదరకుండా, విఘ్నాలకు చెదరకుండా, తెలుగుజాతి అభ్యున్నతే లక్ష్యంగా సాగుతోన్న తెలుగుదేశం ప్రస్థానం స్ఫూర్తిదాయకమని తెలుగు రైతు అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి అభ్యున్నతే లక్ష్యంగా సాగుతోన్న తెలుగుదేశం ప్రస్థానం స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. కార్యకర్తలే పార్టీకి కంచుకోట అని అభివర్ణించారు. లక్షలమంది కార్యకర్తలు, కోట్లాది ప్రజల ఆశీస్సుల కారణంగానే నాలుగు దశాబ్దాలుగా పసుపు జెండా రెపరెపలాడుతుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్రలో తెదేపా కొత్తశకం లిఖించిందని వివరించారు. రాష్ట్రాభివృద్ధిలో, పేదల సంక్షేమంలో 'తెదేపాకు ముందు, తెదేపా తర్వాత" అని చూసేలా చేసిందని, చరిత్రను తిరగరాసిందని నరవ వెల్లడించారు. ఎన్టీఆర్, చంద్రబాబుల పాలనలో సాధించిన ఎన్నెన్నో అద్భుత విజయాలు, అనితర సాధ్యాలు, తెదేపా వినూత్న పథకాలు దేశానికే దిశానిర్దేశం చేశాయని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు ఎన్టీఆర్ కల్పించిన ఆస్తిహక్కు దేశానికే దిక్సూచి అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు నరవ శశిరేఖ, బసలదొడ్డి ఈరన్న, ఏసేపు, మల్లికార్జున, మీసేవ ఆంజనేయ, భాష, అంజి తదితరు పాల్గొన్నారు.

## వైద్య చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని సిఎంఆర్ఎఫ్-ఎల్ఒసి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్పేట్ కి చెందిన చందన రేఖ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సిఎంఆర్ఎఫ్ -ఎల్ఒసి) ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ - ఎల్ఒసి మంజూరి పత్రాన్ని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి హఫీజ్ పేట్ డివిజన్ మార్చ్ 29 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూహఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్పేట్ కి చెందిన చందన రేఖ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సిఎంఆర్ఎఫ్ -ఎల్ఒసి) ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయలుగా మంజూరి అయినవి అని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అక్కరావు, విమల, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



## సోలార్ ఫ్యాన్ టోపీ ని బహూకరించిన సాదుల రాంబాబు

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మార్చ్ 29:వేసవి కాలంలో వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు కాంగ్రెస్ వీరాభిమాని సాదుల రాంబాబు దుబాయ్ నుంచి తెప్పించిన ప్రత్యేకమైన సోలార్ ఫ్యాన్ పరికరంతో క్యాప్ లో ఇమిడే విధంగా సోలార్ ఫ్యాన్ తయారుచేసి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ కు సింగపూర్ తన నివాసంలో బహుకరించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోలార్ ఫ్యాన్ టోపీని ఉగాది సందర్భంగా అందజేసేందుకు అవకాశం కల్పించాలని ప్రణవ్ ను కోరారు. వెంటనే స్పందించిన ప్రణవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ తీసుకుని సోలార్ ఫ్యాన్ టోపీని బహుకరించే విధంగా ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు.



## భక్తి శక్తులతో గుడ్ ఫ్రైడే వేడుకలు

హుజూరాబాద్ మార్చి 29 జన సముద్రం న్యూస్) మండలంలోని జమ్మికుంట రోడ్ సాయి రూప వెనుక గల హెర్మోన్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా అనేకమంది చేస్తున్న ఉపవాస దీక్షలు గురువారంతో ముగిశాయి. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్థనలతో గంటలు మోగించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎర్ర కుమార్,చర్చి పాస్టర్ మొలుగు ప్రకాష్,లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి, త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయ న్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంతవరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎర్ర కుమార్ ఈ సందర్భంగా చర్చిలోని క్రైస్తవులకు పండ్లు పంపిణీ చేశా రు ఈ కార్యక్రమంలో స్నేహలత, సంజీవ్,అగాపే,వినోద్ కుమార్, ఎర్ర సంజీవ్, ఎర్ర సుప్రియ, సువర్ణ,సిద్ధార్థ,అనిత కుమార్,సునితమ్మ ,సరిత దేవిడ్,బొరగాల రాజయ్య మొలుగు రాజేశ్వరి, శారద సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నేటితో 42 సంవత్సరాలు పూర్తి చేసు కుంటున్న తెలుగుదేశం ప్రయాణం

జన సముద్రం మార్చి 29 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.మార్చి 29 తేదీ 1982 సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు స్వర్గీయ శ్రీ ఎన్టీ రామారావు తెలుగు ప్రజల అభ్యున్నతి, ఆత్మ గౌర పరిరక్షణ కోసం బడుగు బలహీన వర్గాలకు మహిళలకు చట్టసభలలో ప్రాధాన్యం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి తాను కోరుకున్న విధంగానే పార్టీని నడిపించి ఎస్సి, ఎస్టి ,బిసి, మైనార్టీ వర్గాలు ఓసీలలో ఆర్థికంగా వెనుకబడిన వారి నెందరినో చట్టసభల వైపు పయనింపజేశారు.ఉభయ తెలుగు రాష్ట్రాలలో స్వర్గీయ ఎన్టీఆర్ అనుగ్రహంతో మంత్రులు,ముఖ్య మంత్రులు, చట్టసభల సభ్యులు, మరియు అనేక ఇతర పదవులు అనుభవిస్తున్న వారెందరో ఇప్పటికీ పదవులలో ఉన్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ద్వారా ప్రజలలో గుర్తింపు పొంది అనేక ఉన్నత పదవులు అనుభవించి తమ ఉన్నతికి పునాది లాంటిదైనా తెలుగుదేశం పార్టీని లేకుండా చేద్దామని కుట్రలు చేసిన వారికి చెర పకురా చెడేవు అన్న విధంగా తెదేపా ద్రోహులకు సరైన శిక్షలే పడుతున్నాయని ఎన్టీఆర్ అభిమానులు భావిస్తున్నారు.



## పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 29: టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెను భారం పడుతుందని, గతంలో ఒక పేపర్ రాస్తే 200, 2 పేపర్లు రాస్తే 300 ఫీజు ఉండేది కానీ ఇప్పుడు ఒక పేపర్ కి 1000 రూపాయలు రెండు పేపర్లు రాస్తే 2000 రూపాయల ఫీజు పెట్టడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షలు ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలునిర్వహిస్తామన్నారు. కానీ ఎన్నికల హామీకి విరుద్ధంగా టెట్ పరీక్షకు అధిక ఫీజు పెట్టారని, లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు టెట్ పరీక్షకుసన్నద్ధమవుతున్నారని ఇప్పటికే బిఆర్ఎస్ పాలనలో పరీక్ష ఫీజులు కట్టి, కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగులు ఆర్థికభారంతో ఉన్నారని, రేపటి నుంచి టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో పాత ఫీజునే తీసుకోవాలని, అదే విధంగా పరీక్ష సెంటర్లను కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య కూడా పెంచాలని, దీని వల్ల నిరుద్యోగుల పై ప్రయాణ భారం తగ్గనుందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు అండగా ఉండాలని, ప్రభుత్వం అధికారులు పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని రాము యాదవ్ డిమాండ్ చేశారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నళినీ దేవి దంపతులు దేవస్థానానికి కూలర్ బహుకరణ



కందుకూరు జనసముద్రం న్యూస్ మార్చి 29కందుకూరు : ఉలవపాడు గ్రామంలోని కనక దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో నళినీ దేవి దంపతులు పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఉన్నం రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కందుకూరు నియోజక వర్గం పరిధి లోని ఉన్నం నళినీ దేవి - హరిబాబు దంపతులు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రోజున కనక దుర్గమ్మ తల్లి ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ ఉన్నం రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతేకాకుండా గ్రామస్తుల కోరిక మేరకు భక్తుల సౌకర్యార్థం దేవస్థానానికి ఉచితంగా మంచినీటి కూలర్ ను అందజేశారు. అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నలినిదేవి - హరిబాబు దంపతులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అందుకే భక్తుల సౌకర్యార్థం ఉలవపాడు గ్రామంలోని కనక దుర్గమ్మ తల్లి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు వేసవి కాలంలో దేవస్థానానికి వచ్చి పోయే భక్తుల సౌకర్యార్థం చల్లని మంచినీటిని అందించేందుకు కూలర్ ను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నళినీ దేవి దంపతులు స్వయంగా భక్తులకు అన్నం వడ్డించి తోటి వారి పట్ల తమకు గల మంచి మనసును స్వయంగా చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ వేమిరెడ్డి.సురేంద్ర రెడ్డి తోపాటు వందలాది మంది కనక దుర్గమ్మ తల్లి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## క్రీస్తు లోక కల్యాణం నిమిత్తం సిలువలో అనేక శ్రమలో బలియాగం

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడుబూరు :మండలంలోని స్థానిక సిఎస్ఐ చర్చ్ లో మానవాళి తప్పిదాలకు ఏసుక్రీస్తు సిలువలో బలియాగమై విముక్తి కలిగించారని సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ సంజీవ్ రావు గుడ్ ఫ్రైడే సందేశమిచ్చారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా పెద్దకడబూరులోని ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. క్రీస్తు లోక కల్యాణం నిమిత్తం సిలువలో అనేక శ్రమలు పొంది సిలువలో ప్రాణాలు అర్పించారని, ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. అనంతరం యూత్ కమిటీ సహకారంతో శుక్రవారం గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకుని సిలువ యాత్ర నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సిలువ యాత్ర నాటికను ప్రదర్శించారు. ఆనాడు క్రీస్తు పడిన సిలువ శ్రమలను కళ్లకు కట్టినట్లు చూపించి అందరిని కంటతడి పెట్టించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు. భక్తులు పాల్గొన్నారు.



## 2వ వార్డు లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

## పాల్గొన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

జనసముద్రం న్యూస్, మార్చి 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.తెలుగుదేశం,జనసేన బీజేపి పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు"బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం మాచర్ల పట్టణంలోని 2వ వార్డులో శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల మధుబాబు,మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు అధ్యక్షులు కొమెర దుర్గారావు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్యాగంటి మల్లికార్జున రావు,యేనుముల కేశవరెడ్డి,78వ బూత్ ఇంచార్జ్ నల్లమల్ల వెంకటేశ్వర్లు,యూనిట్ ఇంచార్జ్గడ్డం మల్లిఖార్జున,బీజేపీ టౌన్ అధ్యక్షులుఓర్సు కాంత్ కుమార్,జనసేన పార్టీ అధికారప్రతినిధి నక్షత్రం ప్రసాద్,లాలా గౌడ్,షేక్ మోదీనె ,ఎక్స్ కౌన్సిలర్లుతెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, టీడీపీ మహిళా కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



## సమస్తమానవాళికోసం జీసస్ మహాత్యాగమే గుడ్ ఫ్రైడే యువనేత వెంకన్న బాబు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి. దొరసానిపాడు ,మార్చ్29: గుడ్ ఫ్రైడే శాంతి ర్యాలీలో పాల్గొన్న బొండాడ వెంకన్న బాబు ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడు గ్రామంలో నిర్వహించిన గుడ్ ఫ్రైడే సందర్భంగా శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైవ సేవకుల నుండి బొండాడ వెంకన్న బాబు ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వెంకన్న బాబు మాట్లాడుతూ మానవాళి కోసం కరుణామయుని మహాత్యాగమే గుడ్ ఫ్రైడే.. జీసస్ జీవితమే మానవాళికి గొప్ప సందేశం' అనిఅన్నారు.ఏసు ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రైడే రోజు. ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు' అనిపేర్కొన్నారు .మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం. ఇవన్నీ తన జీవితం, బోధనలు ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలుఅని అన్నారు. క్రీస్తు దేవుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గుడ్ ఫ్రైడే సందర్భంగాఆకాంక్షించారు. శాంతి ర్యాలీలో సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్, ఎంపీటీసీ అల్లాడ హరే రామకృష్ణ,వెంకీ అన్న యువసేన యూత్ లీడర్ డీజే రాజు,పండు,రాము, పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.



# సి ఎస్ ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 29: హుజూరాబాద్ లో గుడ్ ఫ్రైడే వేడుకలు CSI చర్చ్ లో ఘనంగా జరుపుకున్నారు. భక్తులు సిలువ ధ్యానం లో పాల్గొన్నారు, బైబిల్ వాక్యములు చదివారు, పాటలు పాడారు, ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమములో హుజూరాబాద్ చర్చ్ అయ్యగారు Rev. చంద్రపల్కల సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో వందలాది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో చర్చ్ సెక్రెటరీ సోల్లు బాబు, చర్చ్ ట్రెజరీ అమర్లపుడి. ప్రియాంక శరణ్, సొల్లు సునీత, రవీందర్, శ్రీలత, . సబిత ప్రతాప్, .శోభ జాన్సన్, జ్యోతి, . భావన, రాణి, నీలమ్మ, శైలజ, కనుకలక్ష్మి, సురేఖ, పుష్పలత, .ప్రభావతి, సంపత్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గానికి

## ఎల్ ఎండి నుండి సాగునీరు ఏప్రిల్ 15 వరకు అందించాలి



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చి 29: హుజురాబాద్ నియోజకవర్గానికి LMD నుండి సాగునీరు ఏప్రిల్ 15 వరకు విడుదల చేయాలి.వరి చేనులు పొట్ట దశలో , ఉన్నందున సాగునీరును అందించి రైతులను ఆదుకోవాలని సింగిల్ విండో చైర్మన్ కొండల్ రెడ్డి కోరారు. నుండి నల్లగొండ,సూర్యపేట, ఖమ్మం వరకు సాగునీరు తరలించడం జరుగుతుంది దీని హుజురాబాద్ నియోజకవర్గ రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.





## ఎన్నికల కమిషనర్

## గంబిరావుపేట్ మండల్ ఎస్ఐ ఎన్నికల నిబంధన

## ఆల్ పార్టీ అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ జన సముద్రం న్యూస్ మార్చి 29 గంభీరావుపేట్ మండల శాఖ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గంబి రావుపేట్ ఏఎస్ఐ గారు గంభీరావుపేట్ మండలంలోని పొలిటికల్ పార్టీ ఆల్ పార్టీల సంబంధించిన సభ్యులను అధ్యక్షులు 18 విలేజి సభ్యులను పిలిపించడం జరిగింది ఎన్నికల అవగాహన ఎన్నికల పాటించవలసిననియమ నిబంధన గురించి ఆల్ పార్టీ సభ్యులకు అవగాహన కోచింగ్ ఇవ్వడం జరిగింది వాట్సప్ గ్రూపుల ద్వారా రెచ్చగొట్టే పోస్టులు మరియు రెచ్చగొట్టే మాటల ద్వారా దూషించుకోవడం ఎటువంటి గొడవలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగును శిక్ష విధించడం జరుగును ముందస్తు జాగ్రత్తగా మండల అధ్యక్షులు గౌరవ సభ్యులకు విలేజి గౌరవ అధ్యక్షులు గౌరవ సభ్యులకు సామరస్యంగా శాంతియుతంగా నిర్వహించాలని ఆల్ పార్టీ సభ్యులకువివరించడం జరిగింది. కేసుల పరిణామాలు గురించి వివరించడం జరిగింది అందరూ కలిసిమెలిసి ఎన్నికల్లో సహకరించగలరని కొనడం జరిగింది గంభరావుపేట ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది



## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ కైవసం

## భువనగిరి పార్లమెంట్ యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్

తుంగతుర్తి ప్రతినిధి మార్చి 29 జనసముద్రం న్యూస్హైదరాబాద్ గాంధీ భవన్ లో తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ నాయకులు భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిభువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులను కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో..... భువనగిరి పార్లమెంటు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల అనిల్, బొంకూరి జలంధర్, దేవరపు రమేష్, మాచర్ల యాకన్న, మాచర్ల రామ్ ఆజాద్ కాస్ట్రో, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యంతోనే రైతుల సంక్షోభం

## ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి

## మాజీ ఎమ్మెల్యేగాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి ప్రతినిధి మార్చి 29 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా:తుంగతుర్తి మండలం వెలుగుపల్లి, సింగారం తండా, మొండికుంట తండాల గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను శుక్రవారం పరిశీలించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా, గాదరి కిశోర్ కుమార్..ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి. కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యం వల్లనే వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్ళింది....కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాళేశ్వరం ఎస్సారెస్పీ ఆయకట్టు ఎడారిలా మార్చారని విమర్శించారు.ఎక్కడ కేసీఆర్ కు పేరు వస్తుందో అని అక్కస్సుతో కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టుని నిష్ప్రయోజనం చేశారు....నీటిని ఎత్తిపోసి కష్టకాలంలో ఉన్న రైతులకు ఇవ్వాలన్న కనీస సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు.నేడు ఏ గ్రామానికి వెళ్లిన ఎండిపోయిన పంట పొలాలతో రైతులు బోరున విలపిస్తున్నారు....ఎండిపోయిన పంట పొలాలను ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే వెళ్లి పరిశీలించాలన్న సోయి కూడా లేదని అన్నారు.మంత్రులకు దమ్ముంటే రైతుల వద్దకు వెళ్లి ఎండిపోయిన పంట పొలాల వివరాలను తెలుసుకోవాలి. కోరారుప్రకృతి తెచ్చిన కరువు కంటేకూడా పాలకులనిర్లక్ష్యం, అవగాహ నరాహిత్యం వల్లనే ఎక్కడికి అక్కడ పంటలు ఎండిపోయాయి....కేసీఆర్ మీద కోపంతో రైతులకు శిక్ష వేశ నేడు సాగునీరు త్రాగునీరు ఇయ్యకుండా చేస్తున్నారని అన్నారు. కాలేశ్వరంలో ఎత్తిపోతలు చేసినట్లయితే నేడు ఈ దినస్థితికి రైతులు చేరుకునేవారుకాంగ్రెస్ పార్టీ వాళ్లు రైతు వ్యతిరేక ప్రభుత్వం...ఎస్సారెస్పీ ఫేజ్-2 కింద నీళ్లు ఇస్తాం, పంటలు సాగు చేసుకోమని చెప్పి మరీ రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అని అన్నారు.15 రోజుల పూర్తిస్థాయిలో ఎస్సారెస్పీ కాలువలు నీళ్లు రాకపోవడంతో, పంట పొలాలు వెనుకబడి నేడు రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూసినట్టు తెలిపారు. సుమారు తుంగతుర్తి మండలంలో వేలెకరాల నష్టపోయినట్లు, నష్టపోయిన ప్రతి రైతు ఎకరాకు 25 వేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చే




విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి నీ డిమాండ్ చేశారునేడు ఏ గ్రామానికి వెళ్లిన ఎండిపోయిన పంట పొలాలు, చెరువులు, కుంటలు కనిపిస్తున్నాయి. ఎండిపోయిన పలువులు రైతుల కుటుంబాలతో ముచ్చటించారు. ఎకరాకు 25 వేల నుండి 30000 పెట్టుబడి పూర్తిగా నష్ట పోయినట్లు తెలిపారుగత బీఆర్ఎస్ పాలనలో రైతులను రారాజు చేసిన ఘనత కేసీఆర్ దే.. నాని అన్నారు. తక్షణమే జిల్లా మంత్రులు ఎండిపోయిన పొలాలను పరిశీలించి రైతులకు నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ 500 బోనస్ రైతు భరోసా నేటి వరకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో. బి ఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్ బాబు డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ ఎంపీటీసీ కవిత, ఎస్ ఏ రజాక్ సోమశేఖర్ గౌడ్ గుండ గాని రాములు గౌడ్ సురేష్ గౌడ్ కల్లేట్లపల్లి ఉప్పలయ్య రఘునందన్ రెడ్డి శంకర్ నాయక్ మామిడి వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎంపీ అభ్యర్థికి అభినందనలు

జనసముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 29, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాకా గడ్డం బ్రదర్స్ సేవా సమితి సభ్యులు శు క్రవారం రోజున మంచిర్యాలలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని మర్యాద కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ పెద్దపెల్లి లోక్ సభ ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీని కాంగ్రెస్ పార్టి అధిష్టానం ఎంపిక చేయడం శుభ పరిణామం అన్నారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి ఇంకా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి మండలంలో పర్యటిస్తానని వంశీ అన్నారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్, పఠాన్, జైన సాంబయ్య, దాసరి శ్రీనివాస్, సాలిగామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్టియన్లకు గుడ్ ఫ్రైడే

## శుభాకాంక్షలు:మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా క్రిస్టియన్లు గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.భువనగిరిలోని మున్నా చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరవగా ఫాస్టర్లు దీవెనలు చేశారు.అనంతరం చైర్మెన్ క్రిస్టియన్లకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపి క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలని కోరారు.



## ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని

## రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్

ఎల్కతుర్తి మార్చి 29 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలంలోని ఎండిపోతున్న పంటలను సందర్శించిన రైతు రక్షణ సమితి నాయకులుభూగర్భ జలాలు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయని ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు గారు జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ డిమాండ్ చేశారు శుక్రవారం ఎల్కతుర్తి మండల%శీ% గోపాలపురం చింతలపల్లి గ్రామాలలో నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలను జిల్లా రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో పరిశీలించారు కెనాలి నీరు విడుదల చేసి ఆదుకోవాలి రైతులను ఆదుకోవాలని అన్నారు అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు పంటలను కాపాడుకునేందుకు రైతులు బోర్లు బావులు తవ్విస్తున్న నీరు రావడం లేదు అందువల్ల రైతులకు పంట నష్టం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు లేకపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వరికెల కిషన్ రావు హింగే భాస్కర్ వంకే రాజు హింగే రవీందర్ రావుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తి ఖాతా నుండి 7 లక్షలు మాయం



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:29బ్యాంక్ ఖాతా నుండి 7లక్షలు చోరీ జరిగిన ఘటన ముదిగొండ పంజాబ్ నేషనల్ బ్యాంకులో గురువారం జరిగింది. ముదిగొండ గ్రామానికి చెందిన మారుపాకల బాలయ్య అకౌంట్ నుండి 7లక్షలు డెబిట్ అయినట్టు మెసేజ్ రావడంతో బ్యాంకు వారిని సంప్రదిస్తే ఆన్లైన్ ఫ్రాడ్ జరిగిందని, పూర్తి వివరాలు చెప్పడం లేదన్నారు. 20 రోజుల క్రితం మరో వ్యక్తి అకౌంట్ నుండి రూ.70వేలు డ్రా అయ్యాయని, బ్యాంక్ అధికారులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.




## వెలువర్తిలో రెడ్ క్రాస్ ఉచిత వైద్య శిబిరం

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలో రెడ్ క్రాస్ మొబైల్ మెడికేర్ యూనియన్ కార్యక్రమంలో భాగంగా వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.పరీక్షలు నిర్వహించిన అనంతరం 93 మంది వృద్ధులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మెన్ దీడ్డి బాలాజీ పాల్గొన్నారు.



## ఇండియా ఎక్సెలెన్సీ అవార్డు గ్రహీత

## డాక్టర్ అశోక్ పరికిపండ్లకు ఆత్మీయ సన్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 29 కరోనా కష్టకాలంలో ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అసాధారణ ధైర్యంతో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలు, 178 రోజులపాటు తన బైక్ పై ప్రజా చైతన్య యాత్ర చేస్తూ సుమారు 18,600కిలోమీటర్లు ప్రయాణం చేసి 2860 చోట్ల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి తన స్వహస్తాలతో కరోనా వ్యాధిపై పనిచేసే రెసిస్టెన్స్ పవర్ ని పెంచే బూస్టార్ డోసు గా పనిచేస్తున్న అర్సనికల్బం అనే మందును ఉచితంగా సుమారు 8 లక్షల మందికి పంపిణీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని బ్లి0డ్ విన్ సంస్థ వారు బెంగళూరు ఎయిర్ పోర్ట్ ఎదురుగా గల తాజ్ హోటల్లో ఇండియా ఎక్సెలెన్సీ జాతీయ అవార్డ ను అందజేసిన సందర్భాన్ని పురస్కరించుకొని జనగాం లోని మార్కండేయ గుడిలో జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వీవర్స్ సెల్లు జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్ అధ్యక్షతన డాక్టర్ అశోక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ అశోక్ హోమియోపతి వైద్యునిగా, సైకాలజిస్ట్ గా, సామాజికవేత్తగా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్గా, శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర నాయకులుగా, గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్గా, ఆత్మహత్య నివారణ కమిటీ చైర్మన్గా వివిధ రంగాలలో అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం నాయకులు గందె వెంకట్రామయ్య, సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి,దోర్నాల వెంకటేశ్వర్లు, పాము మోహన్, మామిడాల రమేష్, నరేష్, సందీప్, సూర్యనారాయణ, దివ్యశ్రీ,రమేష్ లతో పాటు కుల బాంధవులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

## నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపుడి సైది రెడ్డి



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి: 29 భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం స్థానిక పిపిఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గారు విచ్చేసి మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం చేసిన మంచి పనులు సంక్షేమ పథకాలు ఈ ఎన్నికలలో బిజెపి విజయానికి నాంది అని దేశంలో ఈసారి 400 సీట్లు భారతీయ జనతా పార్టీ గెలవడం ఖాయమని అందులో మన నల్లగొండ పార్లమెంటు కూడా ఉండడం కోసం మనందరం కలసికట్టుగా నల్లగొండ పార్లమెంటుపై కాషాయం జెండా ఎగరవేయడం కోసం పనిచేద్దామని గతంలో నల్లగొండ పార్లమెంటు నుండి ప్రాతినిధ్యం వహించిన ఏ పార్లమెంటు సభ్యుడు కూడా నల్లగొండ వెనుకబాటు తనం గురించి నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి కరువు కాటకాల గురించి పార్లమెంట్ స్థాయిలో పెద్దల దృష్టికి తీసుకుపోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఈసారి బిజెపి అభ్యర్థిని అయిన నన్ను గెలిపిస్తే తప్పకుండా నల్లగొండ పార్లమెంటు ప్రతిష్టతను ఢిల్లీలో వినిపిస్తానని మూడవసారి నరేంద్ర మోడీ గారిని ప్రధానమంత్రిని చేయడంలో నల్లగొండ పార్లమెంటు ప్రాతినిధ్యం కూడా అవసరమని 550 సంవత్సరాల అయోధ్య రామ మందిరం సాకారం చేసిన నరేంద్ర మోడీ గారికి ఓటు ద్వారా ఒక గొప్ప బహుమతిని ఇవ్వాలని నల్లగొండ పార్లమెంటు ప్రజలకు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు విన్నవించుకుంటున్నాను నల్లగొండ పార్లమెంటు నుండి నన్ను గెలిపిస్తే నల్లగొండ పార్లమెంటు పరిధిలో కేంద్ర ప్రభుత్వం ద్వారా తేవలసినటువంటి అన్ని ప్రాజెక్టులు తీసుకువచ్చి నల్లగొండలో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్కు ఓటు వేస్తే మన ఓటు అక్కరకు రాకుండా పోతుందని దేశంలో మొత్తం కలిపినా కూడా 42 50 సీట్లు గెలిచే పరిస్థితిలో కూడా కాంగ్రెస్ పార్టీ లేదని టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా రాష్ట్రంలో ఉనికిని కోల్పోయిందని టిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కావున కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ బిజెపి పార్టీకి కమలం పువ్వు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించడంలో మీరందరూ కూడా భాగస్వాములు కావాలని దేవరకొండ నియోజకవర్గ ప్రజలను కోరుతున్నాను. దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ కూడా కాషాయం జెండా కోసం కమలం పువ్వు జండా కోసం నరేంద్ర మోడీ ఆశయ సాధన కోసం కలిసికట్టుగా పనిచేసే మన నల్లగొండ పార్లమెంటును కూడా రేపు జరిగే ఎన్నికల్లో నరేంద్ర మోడీ గారికి ఒక బహుమతిగా ఇచ్చే విధంగా మన నియోజకవర్గంలో అభివృద్ధి చేసుకునే విధంగా పాటుపడాలని వినంబపూర్వకంగా కోరుతున్నాను ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ ఏ టి కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనముని రాములు, ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నరసింహారావు మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, సాంబశివుడు మండల అధ్యక్షులు చివర్ల రమేష్ ,సాంబశివుడు జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, తిరుపతి గౌడ్, వట్టెపు గోవర్ధన్, తదితర బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల జనరల్ సెక్రెటరీగా కదిరేణి స్వామి నియామకం

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ వలిగొండ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనరల్ సెక్రెటరీగా కదిరేణి స్వామిని నియమిస్తూ మండల అధ్యక్షులు మారుగోని శ్రీనివాస్ గౌడ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ సమక్షంలో నియామక పత్రం అందజేశారు.స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

# నా మీద విమర్శలు చేసే స్థాయి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి లేదు

### వ్యక్తిగత రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజాక్షేత్రంలో తెలుసుకో

### చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

### చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి (మార్చి 29): వ్యక్తిగత రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ లో జరిగిన నియోజకవర్గం స్థాయి బూత్ కమిటీ ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి నా మీద విమర్శలు చేసే స్థాయి నీకు లేదంటూ ఆయన ఘాటుగా ప్రతిస్పందించారు. దిగజారుడు రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజాక్షేత్రంలో తెలుసుకోవాలని ఆయన సవాల్ విసిరారు. గతంలో నువ్వు ఏం చేసావో నేను ఏం చేశానో ప్రజాక్షేత్రంలో తెలుసుకుందామని ఆయన అన్నారు. బిజెపి పార్టీకి మతం తప్ప ప్రజల సేవ తెలువదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పాలన కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాలు మాని ప్రజలకు సేవ చేయాలని ఆయన హితవు పలికారు. చేవెళ్ల పార్లమెంటును దశలవారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. చేవెళ్లను ఇంకా ఎంతో అభివృద్ధి చేసేది ఉందని ఆయన పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిగా మరోసారి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంటులో ఉన్న సమయంలో ప్రజలకు జవాబు దారిగా ఉండి ఉంటే ప్రజలు నిన్ను ఎందుకు ఓడించారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన తెలిపారు. బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి చెప్పు కోలేక చివరికి మతం పేరుతో ఓట్లు అడుక్కునే స్థాయికి దిగజారారని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. మూడు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందని తెలిపారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి ఓట్లను అడుగుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని బిజెపి టీఆర్ఎస్ ను ప్రజలు ఆదరించే స్థితిలో లేరని ఆయన ఎద్దేవా చేశారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, మాజీ మంత్రి పుష్పలీల, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, ఇన్చార్జ్ ఎంపీపీ సునీత అంధ్యా నాయక్, మాజీ ఎంపీపీ రఘుమా రెడ్డి, బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, నియోజకవర్గం నాయకులు ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, కృష్ణా నాయక్, బేర బాల కిషన్ బాలన్న, కూ న యాదయ్య, వత్తుల రఘుపతి, కప్పా టి పాండురంగారెడ్డి, కాకి ఈశ్వర్, శివగంగ దేవాలయ చైర్మన్ అల్లేకుమార్, గ ద్దగు టి జంగయ్య, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు లాజర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వత్తుల నారాయణ, సుభాష్, సాంబయ్య, నరసింహ గౌడ్, దోమ శ్రీనివాస్ రెడ్డి, కరోల్ల రాములు, మహేందర్, బిక్షపతి, గుర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బజాజ్ ఫైనాన్స్ కస్టమర్లకు గుడ్ న్యూస్ కొండ మల్లేపల్లిలో మంచి ప్రారంభం

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి: 29నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల పరిధిలోని బజాజ్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ ఆఫీస్ నూతనంగా ప్రారంభించడం జరిగింది.ఆఫీస్ మేనేజర్ మాట్లాడుతూ మానభారతదేశంలో గోల్డ్ కేవలం అలంకరణ వస్తువు మాత్రమే కాదని అందరికీ తెలుసు. అందరి కుటుంబాల్లో బంగారం ఆచారాలు, సెంటిమెంట్, అలంకరణ వస్తువుగానే కాకుండా డబ్బు వ్యవహారాలతో కూడా ముడిపడి ఉందాని.చాలా మధ్య తరగతి కుటుంబాలు డబ్బు ఉన్నప్పుడు బంగారు కొని, అవసరాలకు తాకట్టు పెట్టుకుంటారని ఇలా కన్వీనియంట్, ఫ్లెక్సిబుల్ క్రెడిట్ ఆప్షన్లు కోరుకునే కస్టమర్ల కోసం ప్రత్యేకంగా ఓ గోల్డ్ లోన్ అందుబాటులోకి వచ్చిందని అన్నారు.బజాజ్ గోల్డ్ ఫైనాన్స్ స్మార్ట్ ఛాయిస్ గోల్డ్ లోను ప్రవేశపెట్టింది.ఈ కొత్త ఆఫర్ సంప్రదాయ క్రెడిట్ మార్గాలకు ఒక ప్రత్యామ్నాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.కస్టమర్లు ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు చెల్లించకుండా ఈ లోను పొందవచ్చని అన్నారు.అదే రోజు లోన్ అమౌంట్ పంపిణీ అవుతుంది. కస్టమర్లు అత్యవసర ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు నిధులను వేగంగా యాక్సెస్ చేస్తామన్నారు.సాంప్రదాయ ప్రొడక్టులతో పోలిస్తే గోల్డ్ లోన్లు ఆచరణీయమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న క్రెడిట్ ఆప్షన్గా చూస్తున్న వ్యక్తుల సంఖ్య పెరుగుతుండటంతో, వినియోగదారుల ఆర్థిక ప్రవర్తనలో మారుతున్నారనిగోల్డ్ లోన్స్ వివరాలు:.అతి తక్కువ వడ్డీ రేట్లు,ఐదు నిమిషాల్లో లోన్స్ సౌకర్యం,మంచి కస్టమర్ సర్వీస్/ సేవలు, అన్ని ఎన్.బి.ఎఫ్.సి ల కంటే ఎక్కువ గ్రామ్ రేటు, సిబిల్ స్కోర్ త్వరగా పెరుగుతుంది. పర్సనల్ లోన్ సౌకర్యం కలదు.పార్ట్ ఆఫ్ పేమెంట్ మరియు పార్టీ రిలీజ్ సౌకర్యం కలదు.ఆన్లైన్ / ఫోన్ పే లో వడ్డీ, మరియుఅసలుచెల్లించుకోవచ్చు. లోన్ పై టాప్ అప్ సౌకర్యం కలదని జక్కుల శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు

# ఎం పి రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్





జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి:చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలే గెలుపే లక్ష్యంతో నాయకులు,కార్యకర్తల పని చేసి బారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో లో కేఎల్ఆర్ సమక్షంలో ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గత పదేళ్లలో బీజేపీ దోపిడీ పాలన తో విసిగి పోయారని, ఆ క్రమంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ని చేవెళ్ల తో పాటు దేశ వ్యాప్తంగా భారీ ఆధిక్యత తో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తప్పుడు వాగ్దానాలతో , ప్రజల ఆస్తులను భారీగా కార్పొరేట్లు కు దోచిపెట్టిన విషయాన్ని ప్రజలు గమనిచారని తెలిపారు.



చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని స్థితి లో ఉన్నారు ఇటు రాష్ట్రం లో బి ఆర్ ఎస్, దేశం లో బీజేపీలు ఉన్నాయని తెలిపారు. అదే క్రమం లో గడచిన మూడు నెలల్లో నే కాంగ్రెస్ ఇచ్చిన మహిళల ఉచిత బస్ ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా,ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, యువ వికాసం, హామీల నేరవెర్పుకు చిత్త శుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.“”6 న సిఎంరేవంత్ రెడ్డి రాక””వచ్చే నేల 6 రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఫియాబ్ సిటీ లో సభ స్థలాన్ని ఎం పి రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఎ సి పి లక్ష్మీకాంత రెడ్డి, సి ఐ గురువారెడ్డి తో పాటు పలువురు నాయకులు స్థలాని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ మంత్రి పుష్పలీల,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,నాయకుడు చల్లా నరసింహారెడ్డి,దీప భాస్కర్ రెడ్డి,చిగురింత పారిజాత నర్శింహ రెడ్డి,ఏనుగు జంగా రెడ్డి,అమరేందర్ రెడ్డి,మాజీ ఎంపిపి రఘుమారెడ్డి, ఇంచార్జి ఎంపిపి సునీత అంధ్యా నాయక్,కూన యాదయ్య, వి రఘుపతి, కాకి ఈశ్వర్, కృష్ణ నాయక్,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ పట్ల అవగాహన కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ లో సంపూర్ణ హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో స్కిడ్ స్వచ్ఛంద సంస్థ యాదాద్రి జిల్లా వారు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా మండలాలలో గ్రామాలలో హెచ్ఐవి పట్ల అవగాహన కల్పిస్తున్నామని ప్రాజెక్టు మేనేజర్ భాను కుమార్ తెలిపారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు.

# మాధవరం మస్జిద్ కు కుర్చీల బహుకరణ

జనసముద్రం న్యూస్ మునగాల మార్చి 29 మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని మదీనా మస్జిద్ కు గ్రామానికి చెందిన గొట్టిపర్తి శ్రీరాములు వారి తల్లిదండ్రులు జానయ్య-లక్ష్మీ ల జ్ఞాపకార్థం శుక్రవారం సుమారు 35 వేల విలువైన 60 కుర్చీలు బహూకరించారు. ఇంత మంచి సహకారం అందించిన శ్రీరాములు ను మదీనా మస్జిద్ సభ్యులు శాలువాతో సత్కరించారు. కులమతాలకు భిన్నంగా కుర్చీలు బాహకరించిన శ్రీరాములను పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ సదర్ షేక్.సైదా,హస్సేన్, బుజ్జులు, బొజ్జమియా,నాగుల్, పఖీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థి చేయూత

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని జడ్పీ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూతనందించిన పూర్వ విద్యార్థి మల్యాల వేణుగోపాల్ పాఠశాల అవరణలో తన సొంత ఖర్చులతో నిర్మించిన వంట గది విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వేదిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ అధ్వర్యంలో పూర్వ విద్యార్థి తల్లిదండ్రులు మల్యాల , బాబు, వసంత , ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా స్టేజీ , వంటగది నిర్మాణం కోసం రూ.2.30 లక్షల రూపాయలతో నిర్మించామని అన్నారు ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ తల్లిదండ్రులతో పాటు ఆయన సతీమణి మల్యాల అర్చన, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు